



# DD9 వార్త
తెలుగు దినపత్రిక


**మంచిమాట**

గెలవాలన్న స్ఫూర్తితో పోరాడు...
ఓడినా తట్టుకోగలవు.
గెలిచి తీరాలనే అహంతో పోరాడకు...
ఓడిపోతే తట్టుకోలేవు.


www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 149 | గురువారం, 15, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-





## భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు

భోగి - వేడి, సంక్రాంతి - వెలుగు, కనుమ - సంప్రదాయం, మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు... ఈ పండుగ మీ ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటు... **పాఠకులకు గమనిక :-** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు మా కార్యాలయానికి సెలవు.. కనుక రేపు అనగా శుక్రవారం పత్రిక వెలుబడవు. తిరిగి పునః ప్రారంభం శనివారం...

ఎడిటర్

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

- స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,14 :** పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. ఆయనే స్వయ ంగా పొంగల్ వండారు. ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు,

మిగతా2లో...

## మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

- ఇప్పడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
- జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం



**మహబూబ్‌నగర్,జనవరి 14 :** మహబూబ్ నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని

మిగతా2లో...



## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

**ఖమ్మం,జనవరి 14 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్,

మిగతా2లో...

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- 29మంది మావోల లొంగుబాటు



**రాయపూర్,4 :**మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల

మిగతా2లో...



## మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

- అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్
- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా..?
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జనవరి 14 :** ఒక మహిళా ఐఏఎస్ అధికా రిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహా రంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు.

మిగతా2లో...

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

- భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ,జనవరి 14 :** ఇరాన్‌లో కొనసాగు తున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న

మిగతా2లో...

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

- విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు
- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో..?
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 14 :** తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా2లో...



## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

**రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన**

**అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,జనవరి 14 :** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రా ంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి




వివరాలు 2లో

- ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు
- భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
- ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిన్నట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీన పడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

**విజయవాడ,జనవరి 14:**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# ప్రయత్నాలు విఫలం అయినా..ప్రార్థనలు విఫలం కావు

**ఎక్స్‌లో డికె శివకుమార్ ఆసక్తికర పోస్ట్**

**కన్నడ రాజకీయాల్లో మరోమారు ఆసక్తికర చర్చ**



**బెంగళూరు,జనవరి 14 :** కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు విఫలం కావు' అంటూ ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని మైసూరులో మంగళవారంనాడు డీకే కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా పోస్ట్ ఆసక్తిని రేపుతోంది. శివకుమార్ పోస్ట్ కీలకమైన రాజకీయ సంకేతంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆకాంక్షను డీకే శివకుమార్ చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని సిద్ధరామయ్య చెబుతూ వస్తున్నారు. తమిళనాడు నుంచి రాహుల్ తిరిగి వస్తూ మైసూరు విమానాశ్రయంలో దిగినప్పుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో ఆయన వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. రాహుల్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి వెళ్తూ మైసూరులో ఆగారు. అయితే ముగ్గురు నేతలు మధ్య ఎలాంటి సంభాషణలు జరిగాయనేది మాత్రం బయటకు రాలేదు. గత నెలలో రాహుల్‌ను కలిసేందుకు శివకుమార్ ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. శివకుమార్ బుధవారంనాడు షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉద్దేశం ఏమిటనేది ఆసక్తిక రంగా మారింది. డీకేను కొద్ది కాలం ఆగాల్సిందిగా రాహుల్ గాంధీ చెప్పి ఉండవచ్చుని, దీనిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే ఇద్దరినీ ఢిల్లీకి పిలుస్తానని రాహుల్ సూచించి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే రాహుల్‌తో సంభాషణల్లో ఎలాంటి రాజకీయ ప్రస్తావన చోటు చేసుకోలేదని సిద్ధరామయ్య తెలిపారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని, ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని అన్నారు. 2023 మేలో ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పోస్టు విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య గట్టిపోటీ తలెత్తింది. అయితే అధిష్ఠానం డీకేకు నచ్చచెప్పి ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అయితే రొటేషనల్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేందుకు ఒక రాజీ ఫార్ములా అప్పట్లో కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రకారం సిద్ధా రెండున్నరేళ్ల పాలన అనంతరం డీకే ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ఒప్పందం జరిగినట్టు పార్టీ అధికారికంగా ఇంతవరకు

# మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..

**- ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత**



**పశ్చిమ బెంగాల్,జనవరి 14 :** పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీకి, సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ)కి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు. ఐ ప్యాక్ కార్యాలయానికి వెళ్లి మరీ.. కొన్ని డాక్యుమెంట్లను తనతో తీసుకెళ్లారు. దీంతో మమత చర్యకు వ్యతిరే కంగా ఈడీ.. కోల్ కతా హైకోర్టును ఆశ్రయించింది. మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే, ఈడీ ఆరోపణలను ఖండిస్తూ మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఐ-ప్యాక్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. తమ డాక్యుమెంట్లను ఈడీ అక్రమంగా తీసుకెళ్లిందని, తమ పార్టీకి సంబంధించిన అంతర్గత వివరాల్ని సేకరించాలనుకుందని టీఎంసీ ఆరోపించింది. తమ ప్రైవసీకి భంగం కలిగించాలని ఈడీ ప్రయత్నించిందని కోర్టుకు తెలిపింది. తమ వద్ద సేకరించిన డాటాను భద్రంగా ఉంచేలా ఆదేశించాలని కోరింది. తమ పార్టీ వివరాల్ని, ప్రణాళికల్ని బయటపెట్టాలని చూడటం సరికాదని తెలిపింది. అయితే, ఈ ఆరోపణల్ని ఈడీ కొట్టిపారేసింది. తాము ఎలాంటి డాక్యుమెంట్లు తీసుకెళ్లలేదని కోర్టుకు తెలిపింది. తమ చర్యల వల్ల టీఎంసీకి ఎలాంటి నష్టం లేదని కోర్టుకు తెలిపింది. ఇరువురి వాదనలు విన్న జస్టిస్ సువ్ర ఘోష్.. ప్రాథమిక సాక్ష్యాల ఆధారంగా టీఎంసీ పిటిషన్లను కొట్టివేశారు. సుప్రీం కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.

# మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

(మొదటి పేజీ తరువాయి)

విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు. 20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# ఎన్టీవీ జర్నలిస్టు అరెస్టు తొందరపాటు చర్య

**- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**హైదరాబాద్,జనవరి 14 :** ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

# మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# ఇరాన్‌ను తక్షణమే వీడండి

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు. ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

# జర్నలిస్టుల అరెస్టు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

# శబరిమలలో మకర జ్యోతిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు



**శబరిమల,జనవరి 14 :**శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శన మిచ్చింది. పొన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. ఈ సందర్భంగా హరిహ రక్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈశాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. మూలమూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు భారీగా తరలివచ్చారు.

# 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

# మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

- పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జనవరి 14 :**ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

# అన్నదాతలూఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి

**ఆదిలాబాద్ జిల్లా బజార్ హతన్నూర్ జనవరి 13( డిడి 9 వార్త న్యూస్)**
జిల్లాలోని రైతులందరూ తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రీ' చేయించుకోవాలని వ్యవసాయశాఖ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు చేసుకున్న వారు: సంక్షేమశాఖ ద్వారా ఏర్పాటు చేసినరైతుల డిజిటల్ డేటా బేస్, ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల ఆధార్ నంబరు, భూమి,ఇతర వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. రిజిస్ట్రే షన్ అయిన అన్నదాతలకు మాత్రమే కేంద్ర పథకాలైన పీఎంకిసాన్, పంటల బీమా తదితర పథకాలు వర్తించే అవకాశంఉంటుంది. నమోదు కాని వారికి వర్తించవు. రైతు బీమా రాయి తీలు, రుణాలు, ప్రభుత్వ పథ కాలు త్వరగా అందుతాయి ఒకే ఐడీతో లబ్ధినేరుగా బ్యాంకు ఖాతాలోకివస్తుంది భవిష్యత్ పథకాలప్రయోజనాలు సులభంగాఉంటాయి. స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించ



ుకున్నప్పుడుఫార్మర్ ఐడీ ఇస్తారు.రైతుకు అవసరమైన పత్రాలు..ఆధార్కార్డు నంబరు.భూమి పాస్ పుస్తకం వివరాలు. ఆధార్కు లింకు అయి ఉన్న చరవాణి సంఖ్య తప్పనిసరిగా ఉండాలి. రైతు వేదికల్లోని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) ద్వారా రైతులందరూఫార్మర్ రిజిస్ట్రీతప్పనిసరిగాచేస ుకోవాలి.సకాలంలో చేసు కోవటంద్వారా సీపీఎం కిసాన్నిధులు సైతం రైతుల ఖాతాల్లోజమవుతాయని తెలిపారు గిర్నుర్, కాండ్లి కనకదుర్గ మోహద, పిప్రి, వర్తమన్నుర్ గ్రామలకు సంబంధించిన రైతు సోదరులు ఇంక ఎవరైనా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (రైతు గుర్తింపు ప్రక్రియ) చేసుకోని వారు ఉంటే వాళ్ళు చేసుకోగలరని వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృషపాల్ తెలిపారు

# సోనాలలో ఘనంగా సంక్రాతి ముగ్గుల పోటీలు









**బజార్ హత్నూర్, జనవరి, 14(డిడి9వార్త):-**
ఆదిలాబాద్ జిల్లా సోనాలమండల కేంద్రంలో తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో సంక్రాంతి పండుగనుపురస్కరించు కొని,సోనాల పాఠశాల ,కళాశాల విద్యార్థినులకు,మహిళలకు ముగ్గులపోటీలను బుధవారం రోజు నిర్వహించారు.ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనిసందేశాత్మక ,సృజనాత్మక తతోకూడిన,వినూత్న మైన అంశాలను జోడించి రకరకాల రంగులతో, అందమైన, ముగ్గులను వేసి మహిళలు ప్రతిభను చాటుకున్నారు. ముగ్గులను పరిశీలన చేసిన నిర్దారణ న్యాయ నిర్నేతల కమిటీ చక్కనిరంగవల్లులను వేసిన ప్రథమ బహుమతివిజేతగాఊరే శ్రేయతిని, ద్వితీయ బహుమతివిజేతగా మడావి తిరుమలను,తృతీయ బహుమతివిజేతగా సిందే రేణుక ఎంపిక చేసి వారికి ప్రకటించిన నగదు రూపాయలు బహుమతిగా అందించారు.పోటీలో పాల్గొన్న ప్రతీ వారికి ప్రోత్సహక బహుమతులను ఇచ్చారు.ఈ సందర్భంగా, తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తుల శ్రీనివాస్ మాట్లాడుతూ"పండగల ఆచార వ్యవహారాలను, సంస్కృతి సంప్రదాయాలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వచ్చే రోజులలో కూడా పండుగ సందర్భంలలో ఇలాంటిపోటీలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమం లోన్యాయ నిర్ణేతలుగా రడాపు మధుసూదన్ ,రామగిరిప్రకాష్, యోగానంద స్వామి వ్యవహరించగా, సోనాలసర్పంచ్ యాల్ల బిందుజ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,వార్డు సభ్యులు తుల హరీష్, పంచాక్షరి తుల వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రామగిరి శ్రీనివాస్, ఈర్లఅఖిల్,అభిలాష్, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో క్రీడా సంబరం.. పల్లెల్లో సంక్రాంతి సందడి

**- ముగ్గుల పోటీల్లో మహిళల నైపుణ్యం**
**- వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్సై రమ**





**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎడపల్లి మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో బుధవారం క్రీడా వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామ సర్పంచ్ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, ముగ్గుల పోటీలు గ్రామస్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు పండుగ వేళ అందరూ ఐక్యంగా గడపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గ్రామ యువత పలు జట్లుగా విడిపోయి వాలీబాల్ పోటీల్లో తలపడ్డారు. ఈ పోటీలను ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగ సమయాల్లో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన జట్టుకు నగదు బహుమతులను అందజేసి అభినందించారు. మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు పండుగ శోభను రెట్టింపు చేశాయి. మహిళలు తమ ఇంటి ముందు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజు గౌడ్, మంగీలాల్ నాయక్, నీరడి రవికుమార్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు భీమ్లా నాయక్, సంతోష్, రాములు, కళ్యాణ్, రవి తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పండుగ సంబరాల్లో పాలుపంచుకున్నారు.

# బెల్లాల్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు, క్రీడా వేడుకలు





**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బోధన్ మండలం పరిధిలోని బెల్లాల్ గ్రామ పంచాయతీలో వేడుకలు అంబరాన్నంటాయి. బుధవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రామావత్ రాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా గడిపారు. మహిళల నైపుణ్యాన్ని వెలికితీసేలా నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల ముగ్గులతో గ్రామం కొత్త శోభను సంతరించుకుంది. అనంతరం యువత కోసం నిర్వహించిన వాలీబాల్ టోర్నీ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. చిన్నారులు, మహిళల కోసం నిర్వహించిన మ్యూజికల్ ఛైర్ ఆటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ రాజు, ఉప సర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్ మాట్లాడుతూ.. పల్లె సంస్కృతిని కాపాడుతూ అందరూ ఐక్యంగా పండుగ జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, వార్డు సభ్యులు సంక బాయ్, సతీష్, రూప్ సింగ్, మల్లేష్, సంగీత, కవిత, గ్రామ పెద్దలు బుర్రి లక్ష్మణ్, శ్రీనివాస్, సమ్మయ్య, నాగులు, జాకీర్, లలిత, చందర్, లక్ష్మణ్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్, భీమ్ సింగ్, స్వామి, సంతోష్, రఫీక్, సద్దాం, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో చైనా మాంజా బీభత్సం -- బైక్‌పై వెళ్తున్న వ్యక్తి గొంతు కోసి మృతి.



**హైదరాబాద్, జనవరి 14(డిడి9వార్త ప్రతినిధి):-**
సంగారెడ్డి జిల్లాలోని ఫసల్వాది ప్రాంతంలో చైనా మాంజా ఓ వ్యక్తి ప్రాణం తీసింది. బైక్‌పై వెళ్తున్న వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.
మృతుడిని బిహార్ రాష్ట్రానికి చెందిన అద్వైక్‌గా పోలీసులు గుర్తించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.చైనా మాంజా వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# అర్ధరాత్రి పూట జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

**హైదరాబాద్, జనవరి 14(డిడి9వార్త):-**
జర్నలిస్టులు, వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకో వచ్చు అప్పటికీ వారు స్పందిం చకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ, ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదుఎన్టీవీ జర్నలిస్టులుదొం తు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ జర్నలిజంలో కొనసాగుతున్న సీని యర్ జర్నలిస్టులు. వీరి అరెస్టును ఖండిస్తున్నాంఅర్ధరాత్రి పూట తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం -- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

# ఇందూరు తిరుమలలో గోదా రంగనాథుని కళ్యాణ వైభవం




**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ధనుర్మాస ముగింపును పురస్కరించుకుని క్షేత్రంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండువగా సాగింది. ఈ వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత, ఆలయ ధర్మకర్త దిల్‌రాజు-తేజస్విని దంపతులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. క్షేత్ర ఆచార్యులు సంపత్ కుమారాచార్య ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా జరిగింది. గోదాదేవి శ్రీరంగనాథునిలో లీనమైన వైనాన్ని ఈ సందర్భంగా ఆచార్యులు భక్తులకు వివరించారు. ధనుర్మాసమంతా తిరుప్పావై పఠించడం వల్ల వైకుంఠనాథుని కృపకు పాత్రులవుతారని పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్య, విజయ్ స్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి దంపతులు, నర్సారెడ్డి, రమేష్, నరాల సుధాకర్ దంపతులు, ప్రసాద్, భాస్కర్, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.ల

# కల్దుర్కిలో గాలిపటాల పంపిణీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బుధవారం జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపేందుకు యూత్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోరోల్ల జ్యోతి శంకర్, మాజీ ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్, వార్డు సభ్యులు మరియు జనని యూత్ సొసైటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, బాలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జలాల్‌పూర్‌లో కన్నులపండువగా గోదా రంగనాథుల కల్యాణం



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
బాల్కొండ మండలం జలాల్‌పూర్ శివారులోని పురాతన ఆలయంలో గోదాదేవి, శ్రీ రంగనాథ స్వామివారి కల్యాణోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సనాతన సంప్రదాయాలను అనుసరిస్తూ వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ వేడుకను నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, రంగురంగుల పుష్పాలతో అలంకరించిన స్వామివారిని, అమ్మవారిని చూసేందుకు భక్తులు బారులు తీరారు. మంగళవాయిద్యాల మోత, గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కల్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జలాల్‌పూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు : ముగ్గురు అరెస్ట్

**- వ్యాపారికి మత్తు చల్లి నగలు దోపిడీ**

**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
వ్యాపారం పేరిట నమ్మించి, మత్తు మందు ఇచ్చి నగలు, నగదు దోచుకునే అంతర్రాష్ట్ర ముఠా ఉదంతాన్ని నిజామాబాద్ నాలుగో పట్టణ పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి కీలక సమాచారం సేకరించారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ సతీష్ కుమార్, ఎస్‌ఐలు ఉదయ్ కుమార్, సందీప్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ అనే రైస్ వ్యాపారికి నిందితులు పరిచయమయ్యారు. వ్యాపార లావాదేవీల గురించి చర్చించాలంటూ గత ఏడాది డిసెంబరు 17న నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌కు పిలిపించారు. అందరూ కలిసి



మద్యం సేవిస్తున్న సమయంలో బాధితుడికి తెలియకుండా బీరులో మత్తు గోళీలు కలిపారు. అది తాగిన శ్రీనివాస్ స్పృహ కోల్పోవడంతో నిందితులు అతని వద్ద ఉన్న రెండు బంగారు ఉంగరాలు, గొలుసు, నగదుతో ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో బాత ప్రసాదం, నర్సింగారావు, రుద్రా యాదవ్‌లను పట్టుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన బంగారాన్ని హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ గుప్తా వద్ద తాకట్టు పెట్టినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి సెల్ ఫోన్లు, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరు గతంలోనూ రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. గుర్తుతెలియని వ్యక్తులు వ్యాపారం, లాభాల పేరిట మాయమాటలు చెబితే నమ్మవద్దు. వారు ఇచ్చే పానీయాలను సేవించి మోసపోవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుళ్లు శేకర్, రమేష్, సనగేష్‌లను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## బోధన్ వేంకటేశ్వర ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం

**- శాస్త్రోక్తంగా వేడుకలు నిర్వహించిన అర్చకులు**

**- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథ స్వాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు విష్వక్సేనుని ఆరాధనతో కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. గోదాదేవి, రంగనాథ స్వామి వార్లకు కంకణ ధారణ, నూతన వస్త్ర సమర్పణ చేశారు. అనంతరం యాజ్ఞికులు కల్యాణాష్టకాన్ని పఠిస్తూ వేద మంత్రోచ్ఛారణల మధ్య మాంగళ్య పూజ, మాంగళ్య ధారణ కార్యక్రమాలను పూర్తి చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య తలంబ్రాల వేడుక, మాల మార్పిడి కార్యక్రమం కన్నులపండువగా సాగింది. చివరగా మంగళహారతితో కల్యాణోత్సవం వైభవంగా ముగిసింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం యాజ్ఞికులు శ్రీ కలకుంట్ల శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో, ఆలయ పూజారి దీపక్ పాండే సహకారంతో నిర్వహించబడింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. పండుగ రోజున స్వామివారి కల్యాణాన్ని వీక్షించడం పుణ్యప్రదమని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మాచారెడ్డి మండలంలో అమానుషం - 600కు పైగా వీధి కుక్కల హత్య

**- ఐదు గ్రామాల సర్పంచ్లపై కేసులు నమోదు**

**- జంతు ప్రేమికుల ఆగ్రహం**

**కామారెడ్డి,జనవరి 14(డిడి9 వార్త):**
కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల పరిధిలో చోటుచేసుకున్న ఘటన మానవత్వాన్ని తలదన్నే స్థాయిలో తీవ్ర ఆవేదనకు దారితీసింది. వీధి కుక్కల బెడద పెరిగిందన్న కారణంతో శాస్త్రీయ పద్ధతులు పాటించాల్సిన స్థానంలో, మూకుమ్మడిగా విషప్రయోగం చేసి సుమారు 600కు పైగా కుక్కలను హతమార్చిన ఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. మాచారెడ్డి మండలంలోని భవానీపేట, ఫరీద్‌పేట్, వాడి, పాల్వంచ, బండరామేశ్వర్‌పల్లి గ్రామాల్లో గత కొన్ని రోజులుగా వీధి కుక్కల సంఖ్య పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో, గ్రామ పంచాయతీల దృష్టికి విషయం వెళ్లింది. అయితే సమస్యకు శాశ్వత పరిష్కారంగా శస్త్రీయ పద్ధతులు వంధ్యకరణ, పునరావాసం వంటి చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆయా గ్రామాల సర్పంచ్లు కలిసి కుక్కలను విషప్రయోగం చేసి చంపాలని నిర్ణయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కొన్ని రోజుల వ్యవధిలోనే ఐదు గ్రామాల్లో వందల సంఖ్యలో కుక్కలు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి. గ్రామాల వీధులు, పొలాల అంచులు, శివార్లలో కుక్కల మృతదేహాలు కనిపించడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ దారుణంపై సమాచారం అందుకున్న స్ట్రే ఆనిమల్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంటనే సంఘటన స్థలాలను సందర్శించి ఆధారాలు సేకరించారు. కుక్కలపై ఇంతటి అమానుషత్వం పాలకవర్గాల అండదండలతోనే సాధ్యమైందని ఆరోపిస్తూ, మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ ప్రారంభించి, భవానీపేట, ఫరీద్‌పేట్, వాడి, పాల్వంచ, బండరామేశ్వర్‌పల్లి గ్రామాల సర్పంచ్లపై కేసులు నమోదు చేశారు. చంపబడిన కుక్కలను గ్రామ శివార్లలో పాతిపెట్టినట్లు తెలిసిన నేపథ్యంలో, పోలీసులు పశువైద్యాధికారుల సహకారంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో జంతువులను హతమార్చడంపై జంతు ప్రేమికులు, పర్యావరణవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జంతు సంరక్షణ చట్టాల ప్రకారం జంతువులపై హింసాత్మక చర్యలు నేరమని న్యాయనిపుణులు స్పష్టం చేస్తూ, ఈ ఘటనలో బాధ్యులైన వారిపై కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# ఆర్మూర్‌లో చైనా మాంజా విక్రేతల అరెస్టు

**- సాయి కృష్ణ షాపులో 19 బండిల్స్ స్వాధీనం**

**నిజామాబాద్ హోల్‌సేలర్ సహా ముగ్గురిపై క్రిమినల్ కేసులు**

**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
ఆర్మూర్ పట్టణంలో నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తులపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద ఎత్తున చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఆర్మూర్ టౌన్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ బుధవారం వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని సాయి కృష్ణ షాపులో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేధించిన 19 చైనా మాంజా బండిల్స్ లభ్యమయ్యాయి. సుమారు రూ.18 వేలు విలువైన ఈ మాంజాను జప్తు చేసిన పోలీసులు, షాపు యజమానులు నారాయణ, రవిలను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను



విచారించగా ఈ మాంజాను నిజామాబాద్‌కు చెందిన జహీర్ ఖాన్ అనే హోల్‌సేల్ వ్యాపారి వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. దీంతో పోలీసులు నారాయణ, రవిలతో పాటు జహీర్ ఖాన్‌పై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. చైనా మాంజా మనుషులకే కాకుండా, పక్షుల ప్రాణాలకు కూడా అత్యంత ప్రమాదకరమని ఎస్.హెచ్.ఓ పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాలిపటాలు ఎగురవేసేందుకు పర్యావరణానికి హాని చేయని కాటన్ దారాన్ని మాత్రమే వాడాలని ప్రజలకు సూచించారు.

# నెమ్లిలో గడ్డం విట్టల్ మాతృమూర్తి రుకవ్వకు నివాళులు - 5,000 ఆర్థిక సహాయం అందించిన గార్గే శ్రీనివాస్



**నసురుల్లాబాద్, జనవరి 14(డిడి9 వార్త)**
నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గడ్డం విట్టల్ మాతృమూర్తి రుకవ్వ బుధవారం మృతి చెందారు. ఈ విషాదవార్తను బీజేపీ నాయకుడు గార్గే శ్రీనివాస్



కి తెలియజేయగా, ఆయన తన వంతుగా ?5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రుకవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలోబీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు,నేమలి సర్పంచ్ రాంగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ బండి సాయిలు,నసురుల్లాబాద్ మండల ఉపాధ్యక్షులు చందూరు సాయిలు,నెమ్లి బూత్ అధ్యక్షులు బండి లక్ష్మణ్ నారాయణ,సుక్కన్న, తోటి సాయికుమార్, గడ్డం గంగాబోయి, గడ్డం దత్తాత్రి, గడ్డం గంగారంమరియు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు

# బాన్సువాడలో సంక్రాంతి సంబరాలు -- కైట్ ఫెస్టివల్‌కు నేతల సందడి















**బాన్సువాడ, జనవరి 14(డిడి9 వార్త):**
సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ (పతంగుల పండుగ) ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని పట్టణ వాసులు, చిన్నారులతో కలిసి పతంగులను ఎగురవేసి సందడి చేశారు. పిల్లలతో కలసి నేతలు పతంగులు ఎగురవేయడం ఈ వేడుకకు మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రజల మధ్యకు వచ్చి పండుగను కుటుంబ వాతావరణంలో జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం బాన్సువాడ నుండి పండరీపూర్‌కు పాదయాత్రగా బయలుదేరిన భక్తుల బృందానికి పట్టణంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిరం వద్ద పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజు జెండా ఊపి పాదయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పట్టణ ప్రజలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# ఎడపల్లిలో భక్తిశ్రద్ధలతో ఆదర్శ లింగ శివాలయ వార్షికోత్సవం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల కేంద్రం శివారులోని ఆదర్శ లింగ శివాలయ 23వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మలినాథ్ స్వామి మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి బిలోలి, బోధన్ మీదుగా భారీ వాహన శ్రేణితో ఎడపల్లికి చేరుకున్నారు. స్వామివారికి గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి లోక కల్యాణార్థం ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలకు మహారాష్ట్రతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందగట్ల రామచందర్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారు.

# బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త)** ఎడపల్లి మండల మండలంలోని ఎమ్మెస్సీ ఫారం గ్రామానికి చెందిన సత్యనారాయణ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక స్థోమత లేని తరుణంలో బాధితుడు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.47,500 మంజూరు చేసింది. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ నోముల జయశ్రీ, ఉప సర్పంచ్ బషీర్ కలిసి ఈ చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తుందని తెలిపారు. సకాలంలో స్పందించి ఆర్థిక సాయం అందజేసిన ప్రభుత్వానికి బాధితుడు సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ గోవుల రవాణా వాహనం ఢీకొని యువకుడి మృతి : హిందువాహిని ఆగ్రహం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణ శివారులో గోవులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనం ఢీకొని లంగాడాపూర్ గ్రామానికి చెందిన అంజి అనే యువకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని హిందువాహిని నాయకులు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం, నిఘా వైఫల్యం వల్లే ఈ ఘోర ప్రమాదం సంభవించిందని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా హిందువాహిని ప్రతినిధులు మాట్లాడుతూ.. పట్టణ శివారు ప్రాంతాల గుండా యధేచ్ఛగా సాగుతున్న అక్రమ రవాణా వాహనాలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజి మృతికి కారణమైన వాహనం నిబంధనలకు విరుద్ధంగా గోవులను తరలిస్తోందని, వేగంగా ప్రయాణించడమే ఈ ప్రమాదానికి దారితీసిందని ధ్వజమెత్తారు. అక్రమ రవాణాకు పాల్పడుతూ ప్రమాదానికి కారణమైన వాహన యజమాని, డ్రైవర్‌పై తక్షణమే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మృతుడు అంజి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. పట్టణ సరిహద్దుల్లో చెక్ పోస్టులను బలోపేతం చేసి, అక్రమ గోవుల రవాణాను పూర్తిగా అరికట్టాలని బాధ్యులను కఠినంగా శిక్షించకపోతే మరియు బాధితుడి కుటుంబానికి న్యాయం చేయకపోతే, హిందువాహిని ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని నీల్‌గాయ్ మృతి



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** రహదారిపై వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ నీల్‌గాయ్ (బ్లూకౌ) మృతి చెందింది. మంగళవారం రాత్రి ఎడపల్లి మండల పరిధిలోని జాన్కంపేట శివారులో ఈ ఘటన చోటుచేసుకుంది. అటవీ ప్రాంతాల నుంచి జనావాసాల్లోకి వస్తున్న వన్యప్రాణులకు రక్షణ కరువవడంతో ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం.. జాన్కంపేట శివారులోని స్ప్రింగ్ హోటల్ సమీపంలో ఉన్న గుట్ట ప్రాంతం నుంచి రోడ్డు దాటుతున్న నీల్‌గాయ్‌ను గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో సమీపంలోని పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆ మూగజీవి, రక్తస్రావం ఎక్కువై అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. బుధవారం ఉదయం పొలాల్లో మృతదేహాన్ని గమనించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు.

# నిజామాబాద్ అర్బన్‌లో పెరగనున్న పోలింగ్ కేంద్రాలు

- ఈసీ నిబంధనల మేరకే నిర్ణయం: కమిషనర్ దిలీప్‌కుమార్
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచుతున్నట్లు నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, కొత్త కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి బూత్‌లో ఓటర్ల సంఖ్య పరిమితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వివరించారు. ఒక్కో కేంద్రంలో సుమారు 750 నుంచి 770 వరకు ఓటర్లు ఉండేలా నిబంధనల మేరకు కేంద్రాలను పెంచినట్లు పేర్కొన్నారు. దీనివల్ల ఓటర్లు ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు లేవనెత్తిన సందేహాలు, అభ్యంతరాలను కమిషనర్ స్వీకరించారు. క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి, త్వరలోనే తుది నివేదికను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో కైట్ ఫెస్టివల్ -- పాటలపై డ్యాన్సులతో చిందులు వేసిన నాయకులు



**బాన్సువాడ, జనవరి 14(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగిరిపోతుండగా, మైదానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పండుగ సంబరాల్లో పాల్గొని పాటలపై డ్యాన్సులు చేస్తూ చిందులు వేశారు. సంప్రదాయ పాటలతో పాటు ఆధునిక సంగీతానికి కూడా నాయకులు స్టెప్పులు వేయడంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారింది. పిల్లలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గాలిపటాల పోటీల్లో పాల్గొనగా, విజేతలకు బహుమతులు అందజేశారు. పండుగ వాతావరణం బాన్సువాడ పట్టణమంతా పాకి, ప్రజలంతా ఆనందోత్సాహాలతో కైట్ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కోయాల్కర్ కన్నయ్యా కుటుంబానికి షబ్బీర్ అలీ పరామర్శ

**కామారెడ్డి,జనవరి 14(డిడి9 వార్త):** కామారెడ్డి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కోయాల్కర్ కన్నయ్యా మాతృమూర్తి ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కన్నయ్యా కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా నిలబడాలని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ లో డయాలసిస్ భవన పనుల పరిశీలన



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగుల కోసం నిర్మిస్తున్న నూతన భవన పనులను నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ 10 పడకల భవన నిర్మాణం తుది దశకు చేరుకోవడంతో, పనుల వేగవంతంపై నిఘా పెట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, అంకు దాము, తల్లారి నవీన్ బుధవారం ఆసుపత్రికి చేరుకున్నారు. భవన లోపల జరుగుతున్న ఫినిషింగ్ పనులను, విద్యుత్, నీటి సౌకర్యాల ఏర్పాటును దగ్గరుండి చూశారు. రోగులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన నాయకులు పూర్తి వివరాలను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వివరించారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ, సాధ్యమైనంత త్వరగా భవనాన్ని ప్రారంభించేలా చూడాలని ఎమ్మెల్యే వారిని తెలిపారు.

# అవగాహనే ఆరోగ్యానికి అసలైన ఆయుధం

**జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ**
**ఆరోగ్య చైతన్య వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ**



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం, మంచి అలవాట్లను ప్రోత్సహించడమే ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆమె ఛాంబర్‌లో స్వచ్ఛంద ఆరోగ్య అవగాహన సంస్థ ఆరోగ్య చైతన్య వేదిక రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన నీరు, కల్తీ లేని పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. నిత్యం ఆరోగ్య సూత్రాలను పాటించడమే ప్రజారోగ్యానికి అసలైన ఆయుధమని వివరించారు. పోషకాహార లోపం, జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు విద్యుత్తు, భూమి, నీరు వంటి వనరుల సంరక్షణకు, ఆడపిల్లల రక్షణకు ఆరోగ్య చైతన్య వేదిక చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర కన్వీనర్ శ్రీగన్పూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం తేవడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల ఇన్చార్జిలు యాదమ్మ బోధన్, వై.శంకర్ నిజామాబాద్ రూరల్, వి.ప్రవీణ్ రెడ్డి నిజామాబాద్ అర్బన్, డీహెచ్ఈ వేణుగోపాల్, హెచ్ఈఓలు నాగరాజు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఆలయ వార్షికోత్సవ ఆహ్వానం



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర తెలంగాణ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను ఆలయ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం కిసాన్ నగర్‌లోని ఆయన నివాసంలో చైర్మన్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 22, 23, 24 తేదీలలో మూడు రోజుల పాటు ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డితో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాల ఏర్పాట్లపై కమిటీ సభ్యులు చర్చించారు.

# కనూర్ సంజీవ్‌కు అలోక్ నేషనల్ ప్రీమియర్ పురస్కారం

- లఘు చిత్రంలో నటనకు గాను ఉత్తమ నటుడు అవార్డు
- ర్యాలీ యువ రైతు బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :** బాక్సింగ్ రంగంలోనే కాకుండా నటనలోనూ రాణిస్తూ భీంగల్ ప్రాంతానికి చెందిన కనూర్ సంజీవ్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఆయనకు అలోక్ నేషనల్ ప్రీమియర్ అవార్డు లభించింది. ఒక తెలుగు లఘు చిత్రంలో కనబరిచిన ప్రతిభకు గాను ఆయనను ఉత్తమ నటుడు పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. సంజీవ్ అవార్డు గెలుచుకోవడం పట్ల ర్యాలీ యువ రైతు బాక్సింగ్ అకాడమీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అకాడమీలో నిర్వహించిన అభినందన సభలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ రామావత్ మాట్లాడుతూ.. సంజీవ్ కృషిని కొనియాడారు. ఆయన కేవలం బాక్సింగ్ కోచ్‌గానే కాకుండా, అంకితభావం కలిగిన రైతుగా, నటుడిగా విభిన్న రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. సమాజానికి ఆయన ఒక స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అకాడమీ సభ్యులు, క్రీడాకారులు సంజీవ్‌ను పుష్పగుచ్ఛాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీర్కూర్‌లో భోగి సంబరాలు

**- సాంప్రదాయ వేడుకల్లో సర్పంచ్ ధర్మతేజ**

**-- గ్రామమంతా పండగ సందడి**





**బీర్కూర్,జనవరి 14(డిడి9 వార్త):**
బీర్కూర్ పట్టణంలో బుధవారం భోగి పండగ వేడుకలతో పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. పట్టణ కేంద్రంలోని రంగజీనగర్ కాలనీలో తెల్లవారుజామున నిర్వహించిన సంప్రదాయ భోగి మంటల కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మతేజ పాల్గొని గ్రామ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు.సూర్యోదయానికి ముందే భోగి మంటలు వేసి పాత వస్తువులను అగ్నికి ఆహుతి చేయడం ద్వారా చెడును దహించి కొత్తదనాన్ని ఆహ్వానించే సంప్రదాయాన్ని ప్రజలతో కలిసి సర్పంచ్ నిర్వహించారు. అనంతరం గ్రామ పరిధిలోని ప్రకాశరావు క్యాంప్ లో కుటుంబ సభ్యులతో కలిసి మరో భోగి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇదే సమయంలో బీర్కూర్ గాంధీచౌక్ లో ఉపసర్పంచ్ పరమేష్ పంతులు వారి బృందం ఆధ్వర్యంలో భోగి పండగ సందర్భంగా పిల్లలు, యువకులకు గాలి పాటల పంపిణీ జరిపి పండగ ఆనందాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ భోగి మంటలు అనేవి చెడును, ప్రతికూలతలను దహించి కొత్త జీవనానికి ప్రతీక. భోగి,సంక్రాంతి,కనుమ పండుగలు ప్రతి ఇంటా వెలుగు నింపాలి. రైతులకు మంచి దిగుబడి రావాలి, పాడిపంటలు లాభాలు తెచ్చిపెట్టాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు సభ్యురాలు అరిగే గాయత్రి, 14వ వార్డు సభ్యుడు ఆనంద్, కాలనీవాసులు, ఏఎంసీ వైస్ చైర్మన్ యమా రాములు,నాయకులు మియపురం శశికాంత్,మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్,రాజా మాజీ చైర్మన్ ఇంగు రాములు,వార్డు సభ్యులు, కొరిమె రఘు,హైమద్, లింగం, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరంపూరి గ్రామంలో పర్యటన





**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ: జనవరి 13 ( డిడి9 వార్త న్యూస్)**
ధరంపూరి గ్రామస్తుల కోరిక మేరకు ఇచ్చోడ మండలంలోని ధరంపూరి గ్రామంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పర్యటించారు. గ్రామ సర్పంచ్ విశ్వనాథ్, ఉప సర్పంచ్ దుక్రె దామోదర్ పాటిల్‌తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఆడే గజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామంలో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి పనిచేయాలని సూచించారు ధరంపూరి గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు ధరంపూర్ సర్పంచ్ విశ్వనాథ్, ఉప సర్పంచ్ దుక్రె దామోదర్ పాటిల్, దయానంద్,మారుతి,పాండురంగ్, సిరిచెల్మ సర్పంచ్ కాలే రవీందర్,ఉప సర్పంచ్ అజీమ్, యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తూరి లక్ష్మణ్, మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం, నాయకులు షేక్ మహేబూబ్, భీమా భూచన్న,శంషోద్దిన్, షాఫిక్,రాం లక్ష్మణ్, మౌలానా,షేక్ మహేబూబ్, షాఫిక్, కపిల్ దేవ్, ఖాజా భాయ్,రాం లక్ష్మణ్, మౌలానా గ్రామస్తులు జి తతేరం,ఉద్ధవ్,శివాజీ,సిద్ధార్థ,మారుతి,పుండలిక్,నారాయణ,శ్యావ్ రా బై,మీరాభాయ్, రఘునాథ్,రమేష్ తదితరులు ఉన్నారు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలతో బోధిరె గల్లిలో సంక్రాంతి సందడి





**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలోని బోధిరె గల్లిలో బుధవారం ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. బొర్రా హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ ఇంటి ముంగిట వేసే ముగ్గులను కళాఖండాలుగా తీర్చిదిద్ది, రంగులతో గల్లీని ముంచెత్తారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, మన పూర్వీకులు అందించిన సంస్కృతిని, సృజనాత్మకతను భావితరాలకు అందించే కళారూపాలని కొనియాడారు. “ఆడవారు బాగుంటేనే కుటుంబం, సమాజం బాగుంటుంది” అనే నినాదంతో మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ముగ్గులోనూ ఒక సామాజిక సందేశం దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. పోటీలో గెలుపొందిన మొదటి 10 మంది విజేతలకు ఒకే రకమైన బహుమతులను అందజేసి సత్కరించారు. మిగిలిన పాల్గొన్న వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోధిరె స్వామికి యూత్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసయ్య, నాయకులు బోధిరె తిరుపతి, పురస్తు బద్రి, రావుట్ల హరీష్, లింబాద్రి, నీలం గంగాధర్, నరేష్, చింటూ, శ్రీకాంత్, రెడ్డి, ప్రశాంత్, యూత్ సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీలో భీమ్‌గల్ జట్టుకు ద్వితీయ స్థానం



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
సంక్రాంతి సంబరాల్లో భాగంగా అంకాపూర్ గ్రామంలో విడిసి సహకారంతో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి పురుషుల, మహిళల కబడ్డీ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగిసింది. ఈ రసవత్తర పోటీల్లో భీమ్‌గల్ మహిళా జట్టు ప్రతిభ చాటి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. బహుమతుల ప్రధానోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే కూతురు సుచరిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఓటమి చెందినప్పుడు నిరుత్సాహపడకుండా, పట్టుదలతో ప్రతిరోజూ సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గెలుపొందిన జట్లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన భీమ్‌గల్ జట్టుకు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మరియు విడిసి ప్రతినిధుల సహకారంతో రూ. 11 వేల నగదు బహుమతితో పాటు విజేత షీల్డ్‌ను అందజేశారు. క్రీడాకారిణుల ప్రతిభను చూసి నిర్వాహకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి గోపిరెడ్డి, అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, విడిసి అధ్యక్షులు గంగారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గంగాధర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజేందర్, ఎన్ఆర్ఐ ఎన్.సి. గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ రెడ్డిని కలిసిన భీమ్‌గల్ కాలనీ వాసులు



**నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ నగర్ ఎస్సీ మాల గల్లీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ఆ వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మోర్తాడ్‌లోని ప్రజా నిలయంలో వారు సునీల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. వార్డులోని మాల గల్లీ మధ్య నుంచి మురుగు నీరు ప్రవహిస్తుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. దుర్వాసనతో పాటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ మధ్యలో ఉన్న ఈ మురుగు నీటి కాలువను అక్కడి నుంచి తొలగించి, బయటి వైపు నుంచి వెళ్లేలా మళ్లించాలని వారు కోరారు. కాలనీ వాసుల సమస్యను విన్న ముత్యాల సునీల్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ మళ్లింపునకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో 6వ వార్డు మాల సంఘం సభ్యులు వంశీ, అర్గుల శ్రీనివాస్, ప్రేమ్, భూపతి, దినేష్, దేవదాస్, చంద్రకళ, నవీన్, మౌనిక, సత్తెమ్మ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి ఏడుగురు అరెస్టు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
కోటగిరి మండలం కల్లూర్ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో జూదరుల వద్ద నుంచి రూ.7,920 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

# రెంజల్ 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 14(డీడీ9 వార్త) :**
రెంజల్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ సేవలను బుధవారం ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని సౌకర్యాలను, సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అంబులెన్స్‌లో ఉన్న అత్యవసర వైద్య పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అని ఆయన స్వయంగా పరీక్షించారు. అదేవిధంగా మందుల నిల్వలను తనిఖీ చేసి, గడువు ముగిసిన మందులు లేకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, అత్యవసర సమయాల్లో రోగులకు ప్రాథమిక చికిత్స అందించడంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూచించారు. ప్రతిరోజూ వచ్చే కాల్స్ వివరాలను, రోగుల సమాచారాన్ని రికార్డుల్లో పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. వాహనం కండిషన్, ఇంధన నిర్వహణపై ఆరా తీశారు. ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందేలా చూడాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

## : గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక





**దండేపల్లి :** దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ) కోట్నాక తిరుపతి ( అన్నారు. ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానానికి సీఐ రమణమూర్తి, ఎస్సై తహసినుద్దీన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో యువతులు ముగ్గులు వేయడం మరిచిపోయారని పేర్కొన్నారు. శివ గణేష్ యూత్ సభ్యులు మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముస్తఫా, శివ గణేష్ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గం శేఖర్, దుర్గం రవీందర్, న్యాయ నిర్ణేతలు, సభ్యులు పాల్గొన్నారు.